

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
మంగళవారం | అక్టోబర్ 31,2023 | www.navatelangana.com

నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాట్లు చేపట్టాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- నవంబర్ 3 నుంచి 10 వరకు జరిగే అసెంబ్లీ నామినేషన్లు
- ఆర్డీఓ కార్యాలయాన్ని ఎస్పీ యోగేష్ గౌతమ్‌తో కలిసి తనిఖీ

వివరాలు 8లో...



పగిలిన సీసాలు.. విద్యార్థుల అవస్థలు

- కొండనాగుల ప్రాథమిక పాఠశాల పాఠశాల ఆవరణలో ..
- గేటు లేని అసంపూర్తి ప్రహరి గోడ
- పట్టింపు లేని విద్యాధికారులు
- తాగుబోతుల పనే ఇది..

వివరాలు సీఎస్‌లో పెజీల్లో...



చేరికలు బహిరంగం...
మంతనాలు రహస్యం

- కుల సామాజిక వర్గాల వారీగా సంప్రదింపులు
- మహిళా సంఘాలు యువజన సంఘాలను సైతం సంప్రదిస్తున్న నాయకులు
- ఆందోళన కలిగిస్తున్న రెండవ శ్రేణి నాయకుల వ్యవహారం
- గెలిస్తే అభివృద్ధి చేస్తామంటున్న నాయకులు
- కులాల వారీగా భవనాల కోసం నిధులు ఇస్తున్న వైనం





(ఫైల్‌ఫోటో)

మంతనాలు రహస్యంగా జరిగి బహిరంగ ఆత్మీయ సమ్మేళనాలకు సిద్ధమవుతున్న నాయకులు. మరో నాలుగు రోజుల్లో నామినేషన్లు ప్రారంభం కానుండగా రాజకీయ నాయకులు కుల సామాజిక వర్గాల వారీగా కూర్చోబెట్టి రహస్య మంత్రములు జరుపుతున్నారు. నా నుండి మీకేమైనా అన్యాయం జరిగిందా.... ఏనాడైనా మీరు అడిగిన దానికి నేను స్పందించలేదా... లేక సంక్షేమ పథకాలు అమలు చేయడంలో మీకేమైనా అన్యాయం జరిగిందా అంటూ ఎమ్మెల్యేలు గ్రూప్ చర్చలు పెడుతున్నారు. మేము గెలిస్తే మీకు కమ్యూనిటీ భవనం నిర్మించి ఇస్తాం. ఈ రాత్రి ఫోన్ చేసినా స్పందిస్తాం. ఇకనుండి మీకు ఏ సమస్య వచ్చిన దగ్గర ఉండి పరిష్కారం చేస్తామంటూ ప్రతిపక్ష అభ్యర్థులు హామీ ఇస్తున్నారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వివరాలు సీఎస్‌లో...

మహబూబ్ నగర్ లో ప్రతిపక్షాలు ఖాళీ

- అభివృద్ధి, సంక్షేమం చూసి బీఆర్ఎస్ లోకి క్యూ కడుతున్న ప్రతిపక్షాలు
- మంత్రి వి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

రాష్ట్రంలో అధికార బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం చూసి మహబూబ్ నగర్ లో ప్రతిపక్షాలు ఖాళీ అవుతున్నాయని, ఇతర పార్టీల నుంచి క్యూ కడుతున్నారని రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సోమవారం బీజేపీకి చెందిన 42 వ వార్డు మాజీ కౌన్సిలర్ గోనెల పల్లవి, ఆమె భర్త గోనెల విజయ్ కుమార్ మరియు కుమ్మర్ వాడికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు శంకర్ మినిస్టర్ క్యాంపు కార్యాలయంలో మంత్రి సమక్షంలో అధికార బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గత పదేళ్లలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, నీళ్లు, నిధులు, నియామకాలు సాధించుకున్నామని సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అన్ని రంగాల్లోనూ దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి చేరుకుంటుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల సతీష్, కట్టా ఆనంద్ ఉన్నారు.

ఎన్నికల కంట్రోల్ రూమ్‌ను తనిఖీ

నవతెలంగాణ -కందనూలు

కలెక్టరేట్ లోని ఎన్నికల కంట్రోల్ రూమ్ ను కంట్రోల్ రూమ్ ఎన్నికల నోడల్ అధికారిణి రమాదేవి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కంట్రోల్ రూమ్ కు వచ్చే ఫిర్యాదులు, చేపడుతున్న చర్యలను ఆమె పరిశీలించారు. సి విజిల్ యాప్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వస్తున్న ఫిర్యాదులు, పరిష్కార వివరాలను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టరును ఆమె నివేదించారు.ఇప్పటి వరకు సి విజిల్ యాప్ ద్వారా 42 ఫిర్యాదులు రాగా, 29 ఫిర్యాదులు డ్రాప్ చేయగా 13 ఫిర్యాదులు పరిష్కరించినట్లు,1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా 1250 కాల్స్ వచ్చినట్లు, జాతీయ ఫిర్యాదుల పోర్టల్ ద్వారా 260 ఫిర్యాదులు, జిల్లా కంప్లైంట్ కమిటీకి 35 ఫిర్యాదులు అందినట్లు ఆమె వివరించారు.వచ్చిన ప్రతి ఫిర్యాదును ఆయా నియోజకవర్గ సంబంధిత అధికారి ద్వారా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.కంట్రోల్ రూమ్ లో ప్రదర్శించిన రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఎంసిసి, ఎఫ్ఎస్టి, ఫ్లయింగ్ స్క్వాడ్ టీముల వివరాలు, సంప్రదించాల్సిన నెంబర్లతో సహా ఉన్న వివరాలను ఈ సందర్భంగా ఆమె పరిశీలించారు.

ఆశాల హామీలును అమలు చేయాలి : సీఐటీయూ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఆశాలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ, జిల్లా కార్యదర్శి సునీత అన్నారు. సోమవారం టిఎన్జీవో హాలు కృష్ణవేణి చౌకు నందు ఆశ వర్కర్ల జిల్లా సమావేశం జిల్లా అధ్యక్షురాలు పద్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం వీవీ నరసింహ మాట్లాడుతూ సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ప్రమాద ఆరోగ్య బీమా సౌకర్యాలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఆరు నెలల పీఆర్సీ ఫండ్ బకాయిలు, కరోనా రిస్క్ అలవెన్స్ తదితర సమస్యల పరిష్కారం కొరకు సమ్మె చేసిన సందర్భంగా ప్రభుత్వం స్పందించి సమస్యల పరిష్కారం కొరకు కమిటీ నియమించి తద్వారా సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ రాతపూర్వకంగా ఇచ్చిందని ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలన్నారు.అలాగే ఎన్నికల సందర్భంగా ప్రతి పార్టీ కార్మికుల సమస్యల పైన వర్కర్ మేనిఫెస్టో పెట్టాలని అందులో ఆశా వర్కర్లకు సంబంధించి ఫిక్స్ వేతనం రూ.18వేల ఉద్యోగ భద్రత రిటర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ తదితర డిమాండ్ల పైన హామీ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పద్మ, జిల్లా నాయకులు కాంతమ్మ సరస్వతి, పాగుంట పద్మ, నరసమ్మ ,మాధవి, సునీత, లక్ష్మి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆశావర్కర్ల సంఘం జిల్లా కార్యదర్శి సునీత

c m y k

అమరుల త్యాగాలు మరువలేం : ఎస్పీ



మహబూబ్‌నగర్ : పోలీస్ శాఖలో విధి నిర్వహణ చేస్తూ అమరులైన వారి త్యాగాలను మరువ లేమని జిల్లా అదనపు ఎస్పీ రాములు అన్నారు. సోమ వారం పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానం అని అపోహలు వీడి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని కోరారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అమరులైన పోలీస్ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ.. వారి కుటుంబాలకు పోలీస్ శాఖ తరుపున ప్రగాఢ సంతాపన్ని ప్రకటించారు. అమరవీరులు సమాజం కోసం, దేశం కోసం, రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం సంఘవిద్రోహశక్తులచే పోరాడి ప్రాణత్యాగాలు చేశారన్నారు. అమరుల త్యాగాలను నిత్యం స్మరించు కోవాలన్నారు. థలసేమియా, క్యాన్సర్, మెడికల్ ఎమర్జెన్సీ పేషంట్లు, బ్లడ్ కేన్సర్ రోగులు, హిమో ఫీలియా, ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి, తదితర జబ్బులతో బాధపడుతున్న వారి కోసం ఎక్కువగా రక్తం అవసరం ఉంటుందన్నారు. రక్త దానం మహాదానమని, రక్తదానంపై అపోహలు వద్ద న్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సురేష్ కుమార్, లు శ్రీను, నగేష్, కృష్ణయ్య, గవర్నమెంట్ హాస్పటల్ .యు వన్, క్యాంప్ ఇంఛార్జి మోహన్ రెడ్డి, పోలీస్ అసోసి యేషన్ ప్రెసిడెంట్‌వెంకటయ్య పాల్గొన్నారు.

అధికారులు కీలక పాత్ర పోషించాలి

• కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి : సెక్టోరియల్ అధికారులు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఎన్. ఐ.సీ కాన్ఫరెన్స్ హాల్లో సెక్టరియల్ అధికారులకు మాస్టర్ ట్రైనర్ ల ద్వారా ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించగా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సెక్టోరియల్ అధికారులతో మాట్లాడుతూ పోలింగ్ రోజున సెక్టార్ వారీగా పోలింగ్ సజావుగా జరిగే విధంగా సెక్టోరియల్ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమయానికి మాక్ పోలింగ్ జరగటం, అన్ని క్లియర్ అయ్యాక పోలింగ్ ప్రారంభం చేయించడం, ఎక్కడైనా సాంకేతిక సమస్య తలెత్తితే వెంటనే పరిష్కరించే విధంగా ఈ.వీ ఎం ల పనితీరు, ఏర్పాటు పై పూర్తిస్థాయిలో అవగాహన, శిక్షణ పొందాలని సూచించారు. ఎలాంటి తప్పులు, నిర్లక్ష్యానికి తావు లేకుండా ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సిద్ధం కావాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ ఎస్ తిరుపతి రావు, సహాయ రిటర్నింగ్ అధికారులు, సెక్టోరియల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత



అలంపూర్ : అలంపూర్ మండల కేంద్రంలోని టూరిజం హోటల్ మలుపు వద్ద సోమవారం వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా ద్విచక్ర వాహనంపై మద్యం తీసుకు వెళుతున్న వ్యక్తిని పట్టుకొని కేసు నమోదు చేసినట్టు ఎస్సై రమేష్ తెలిపారు. మండలంలోని గుండిమల్ల గ్రామానికి చెందిన బోయదుబ్బన్న అనే వ్యక్తి తన బెల్ట్ షాప్‌లో విక్రయించేందుకు 8.6 లీటర్ల మద్యం బాటిళ్లను తీసుకువెళుతుండగా తమ పోలీస్ సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకొని, రూ.31 వేల 240 రూపాయల విలువచేసే మద్యంతో పాటు, ఒక బైక్‌ను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

భర్తచేతిలో భార్య హతం

• సంఘటన స్థలాన్ని పరిశీలించిన సీఐ, ఎస్సై

హన్వాడ : మండలంలోని కిష్టం పల్లి గ్రామంలో భర్త చేతిలో భార్య ఆర్థిక గురైన సంఘటన చోటుచేసుకుంది గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కిష్టం పల్లి చెందిన ఈశ్వరమ్మ 38 పై అనుమానంతో భర్త కృష్ణయ్య ఈశ్వరమ్మల మధ్య తరచూ గొడవలు జరిగే వి అయితే ఆదివారం రాత్రి భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది దీంతో భర్త భార్య కాళ్లు కట్టి కుర్చీపై కూర్చోబెట్టాడు మెడకు చున్నీతో కట్టి ఇంట్లో చెప్పినట్టు వింటావా లేదంటే చంపేస్తా అని బెదిరించాడు.. నేను ఏమి తప్పు చేయలేదు చంపి అని ఆమె అనడంతో కోపంతో కుర్చుని తోసేసాడు మెడకు కట్టిన చున్నీ బిగుసుకుని ఈశ్వరమ్మ మృతి చెందింది. భర్త కృష్ణయ్య దీన్ని ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశాడు మృతురాలి తండ్రికి అనుమానం రావడంతో సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు పోలీసులు విచారణ చేయగా భర్తే హత్య చేసి ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించే ప్రయత్నం చేసినట్లు తెలిసింది. సంఘటన స్థలాన్ని రూరల్ సీఐ స్వామి హన్వాడ ఎస్సై రవి పరిశీలించారు. మృతురాలికి కుతూరు, ఇద్దరు కుమారులు ఉన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు

కరాటే మాస్టర్‌కి సన్మానం



బాలానగర్ : సోమవారం మండల కేంద్రం బాలానగర్లో జరిగిన కార్యక్రమం రాష్ట్రస్థాయి మార్షల్ ఆర్ట్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చెన్నయ్య మాస్టర్ మహబ ూబ్‌నగర్ పర్యటనలో భాగంగా బాలానగర్ మండల కేంద్రం న్యూ పవర్ షొటోకాన్ కరాటే డో అసోసియేషన్ తరుపున వారికి ఘన స్వాగతం పలుకడం జరిగింది... చెన్నయ్య మాస్టర్ మాట్లాడుతూ అమ్మాయిలకు ఆత్మరక్షణ కరాటే ఎంతో అవసరం అని అన్నారు. రాష్ట్ర కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చెన్నయ్య మాస్టర్ విద్యార్థులకు గ్రేడింగ్ కరాటే బెల్ట్స్ ప్రధానంగా చేయడం జరిగింది. వారిని న్యూ పవర్ష కరాటే గ్రాండ్ మాస్టర్ రవి కుమార్ జూనియర్ మాస్టర్స్, శ్రీను మాస్టర్ నవీన్ మాస్టర్ అశోక్ మాస్టర్ రవి కుమార్ మాస్టర్ గర్ల్స్ మాస్టర్స్ వీణ మాస్టర్ సుస్మిత మాస్ట, దీక్షితిక మాస్టర్ , భాను లక్ష్మి మాస్టర్ ,, విద్యార్థులు తల్లిదండ్రులు కలిసి చెన్నయ్య మాస్టర్‌ని సన్మానించారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా..

మహబూబ్‌నగర్ : మహబూబ్‌నగర్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే వై శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం మార్నింగ్ నడకలో మహబూబ్ నగర్ టౌన్ లో బాయ్స్ కాలేజ్ గ్రౌండ్ లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డి. హర్షవర్ధన్ రెడ్డి మార్నింగ్ వాక్ లో మహబూబ్ నగర్ ప్రజలను కలవడం జరిగింది. స్థానిక ప్రజలను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాలమూరులో జరుగుతున్న పరిణామాలు ఎలా ఉన్నాయి మీరు ఏ రకమైన సమస్యలు ఎదుర్కొంటున్నారు అని అడిగి తెలుసుకున్నారు. స్పోర్ట్స్ కు సంబంధించిన వివిధ అట్లాంటిక్ స్పోర్ట్స్ వాళ్లని పిలిచి వారితో మాట్లాడారు. అలాగే వివిధ రకాల సమస్యలు మార్నింగ్ వాకర్స్ యూనియన్ ప్రాబ్లమ్స్ చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారికి వివరించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నేను ఉన్నాను మీరు నేరుగా ఎలాంటి సమస్యలైనా నా దగ్గరికి తీసుకు రావచ్చు వాటిని నెరవేర్చే బాధ్యత నాది అని మార్నింగ్ వర్కర్స్ కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో%% బెనహర్. అజ్మత్ అలీ. సాయిబాబా. రాములు యాదవ్. ఏర్పుల నాగరాజు. లింగం నాయక్. రాజు గౌడ్. ఎండీ.ఖాదర్ జగదీష్. కిషన్ నాయక్. తాహెల్. నరేష్ యాదవ్. ఖాదర్. కిరన్. మొయిజ్. లక్ష్మణ్. తదితరులు పాల్గొన్నారు

ఉద్యమ నాయకుడికి పట్టం కట్టాలి

• నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి



వనపర్తి : ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం చూసి తట్టుకో లేక స్వరాష్ట్ర సాధన కోసం ఉద్యమిస్తున్న ఉద్యమ నాయకుడు, కేసీఆర్ తో కలిసి ఎన్నో పోరాటాలు చేసిన వ్యక్తి ప్రస్తుత వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి నియోజకవర్గం ప్రజలందరూ అత్యధిక మెజార్టీని అందించి మరోసారి పట్టం కట్టాలని నియోజకవర్గ ఎన్నికల సమన్వ యకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి ప్రజలను కోరారు. సోమవారం రాత్రి జిల్లా కేంద్రంలోని హనుమాన్ టెకిడి, గాంధీచౌక్ లో గల పలు వ్యాపార వాణిజ్య సము దాయాల వద్దకు వెళ్లి ఆయన ఎన్నికల ప్రచా రాన్ని నిర్వహించారు. సందర్భంగా నియో జకవర్గ ఎన్నికల సమన్వయకర్త ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడానికి నిరంతరం తపన పడే వ్యక్తి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అని ఆయన గుర్తు చేశారు. నాడు బీడు బారిన పంట పొలాలకు కృష్ణమ్మ జలాల పరవళ్లను తొక్కించేలా చేసి నేడు ఎటు చూసినా పంట పొలాలన్నీ ఆకుపచ్చని రంగు వేసినట్లుగా రైతుల కండల్లో ఆనందం చూసిన రైతుబిడ్డ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, రీజనల్ అథారిటీ సభ్యులు ఆవుల రమేష్, కౌన్సిలర్ బండారు కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యుగేందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు గులాం ఖాదర్,నాయకులు నారాయణ దాస్ కిట్టు, రహీం,అస్లాం,రఘు, వెంకటేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ మేనిఫెస్టో సర్పంచులకు పెన్షన్ ..

వార్డ్ మెంబర్లకు వేతనం

• కాంగ్రెస్ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి



మహబూబ్ నగర్ : కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో కీలక భూమిక పోషిస్తున్న సర్పంచ్లకు పెన్షన్‌తో పాటు వార్డు మెంబర్లకు గౌరవ వేతనం ఇచ్చే విధంగా మేనిఫెస్టోలో చేర్చిందని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాల యంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ భారతం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ స్థానిక సంస్థలకు పూర్తిస్థాయి అధికారాలు కల్పిస్తూ రాజ్యాంగంలోని 73 74 సవరణ తీసుకొచ్చి హక్కు కల్పించిన విషయం గుర్తు చేశారు. గ్రామాలలో ప్రజలకు ఏ అవసరాలు తీర్చడానికైనా నిధులు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. సర్పంచ్లకు చెక్ పవర్‌తో పాటు విశేష అధి.,కారం ఇచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీ అ న్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత రెండుసార్లు అధికారం చేపట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల చేత ఎన్నుకోబడ్డ సర్పంచులపై అధికారులతో పని చేస్తూ బెదిరింపు పులకు గురిచేసి పదవి నుంచి తొలగించిన ఘటనలు అనేకం ఉన్నాయ న్నారు. మరో అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ మాట్లాడుతూ కనిక రాష్ట్రం బంగారు తెలంగాణలో సర్పంచులు అప్పులు చేసి అభివృద్ధి చేసి అప్పుల పాలు అయినా ఘటన మన రాష్ట్ర చరిత్రలోనే ఉందన్నారు. స్థానిక ంగా ఉన్న సర్పంచులు అనేక ఆర్థిక ఇబ్బం దులు పడిన ఈ ప్రభుత్వం పట్టించుకో లేదన్నారు. నవంబర్ 5న కాంగ్రెస్ పార్టీ రూపొందించిన మేనిఫెస్టోలో ఈ అంశాన్ని స్పష్టంగా చేర్చా మని, మీరందరూ కాంగ్రెస్ పార్టీలోకి రావా లని కోరారు. ఈ కార్యక్రమంలో మీడియా సెల్ కన్వీనర్ సి జె బెనర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

బాలానగర్ : బాలానగర్ మండలంలోని చింతకుంట తండాలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన జర్పుల శీను నాయ క్, జర్పుల శంకర్ నాయక్ సోమవారం జ డ్చర్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శాసన సభ అభ్యర్థి జనంపల్లి అనిరుధ్ రెడ్డి సమ క్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి కాంగ్రెస్ కండు వా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. రాజాపూర్ మండల పరిధిలోని ఇబ్రహీం పల్లి బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.



ఎస్ఎఫ్ఐ నుంచి బహిష్కరణ

జడ్చర్ల : జడ్చర్ల మండల కేంద్రం పాత బజార్లో ఆదివారం జడ్చర్ల శాసనసభ్యులు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో 50 మంది ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. సోమవారం జిల్లా అధ్యక్షులు భరత్ మాట్లాడుతూ గతంలో వారు ఎస్ఎఫ్ఐలో పని చేసిన మాట నిజమే గత రెండు సంవత్సరాలుగా బీఆర్ఎస్‌లో చేరిన కార్యకర్తలు కమిటీలో అసలు పనిచేయడం లేదని వాళ్ల సభ్యత్వం కూడా జడ్చర్లలో లేదని అన్నారు. పట్టణ అభివృద్ధికి నోచుకోని లక్ష్మారెడ్డి ఈ ఎన్నికల్లో ఓటమి చెందడం ఖాయమని, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జడ్చర్ల పట్టణంలో అలుపెరగని పోరాటాలు చేస్తున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాన్ని అడ్డుకోవడానికి ఎస్ఎఫ్ఐ సభ్యత్వం లేని నాయకులను కూడా ఎస్ఎఫ్ఐ సభ్యులు అంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ కళాశాలలో పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కోసం విద్యా రంగా సమస్యలు పరిష్కరించే వరకు జడ్చర్ల నియోజకవర్గం మొత్తంగా ఎస్ఎఫ్ఐ పోరాడుతూనే ఉంటుందని అన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

గండీడ్ : మండలంలోని మన్సూర్‌పల్లి గ్రామంలో ఈ నెల 25న ఆధిపత్య కులాల చేతిలో హత్యకు గురైన దళిత గోవింద కుటుంబాన్ని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ప్రతినిధి బృందం సోమవారం కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం రాత్రి పొలం దగ్గర దళిత గోవిందును దారుణంగా హత్య చేసిన ఎదుల వెంకట్ రాములు, చిన్న చెన్నయ్య ఇతరులను ఎస్సీ ఎస్టీ హత్య కేసు కింద వెంటనే అరెస్టు చేయాలని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఒక దళితుడిని హత్య చేస్తే 24 గంటల్లో డీ.ఎస్.పీ.,ఆర్డీఓ సందర్శించాలని, కానీ ఇంతవరకు తహసీల్దార్ కూడా ఆ గ్రామాన్ని సందర్శించకపోవడం శోచనీయం అన్నారు. దళిత గోవింద అమ్మాయిని ఏదుల వెంకట్ రాములు కుమారుడు వివాహం చేసుకున్నాడని, పరువు హత్య చేశారన్నారు. చనిపోయిన గోవిందుకు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన దళిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. కుర్మయ్య, జిల్లా నాయకులు మొగులయ్య భీమయ్య, తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో ఐటీబీపీ పోలీస్ కవాతు

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో పోలీస్ శాఖ , ఐటీబీపీ ఫోర్స్ ఆధ్వర్యంలో పట్టణంలో పోలీసుల కవాతు నిర్వహించారు. పట్టణంలోని వికాస్ డిగ్రీ కాలేజ్, చిన్న మసీద్, వాల్మీకి నగర్ ,పాత కరెంటు ఆఫీసు చౌరస్తా, గాంధీ చౌరస్తా ,ఎం.వీ. రామన్ స్కూల్ రోడ్, ఎస్సీ కాలనీ, తెలుగు వాడగుండా కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐటీబీపీకి సంబంధించిన దాదాపు 45 మంది జవాన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరు సీఐ రత్నం మాట్లాడుతూ.. ఎన్నికలలో పటిష్ఠమైన బందో బస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజలు నిష్పక్షపాతంగా ఎలా ంటి భయందోళనకు గురికాకుండా ఓటు హక్కు విని యోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ బీచ్‌పల్లి ,ఎస్ఐ నరేందర్, బెటాలియన్ ఫోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే.. బీఆర్ఎస్ లక్ష్యం

- బీజేపీ, కాంగ్రెస్‌ల నుంచి బీఆర్ఎస్‌లోకి చేరిక
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే

జోగులాంబ గద్వాల : అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల మండలంలోని పరుమల, వీరపురం గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు లక్ష్మన్న, వంశి, ప్రభుదాసు, సురేష్, రాములు, సంజయ్, మహేష్, కృష్ణ, అంజి, గుంత నాగరాజు, కిరణ్ కుమార్‌లతో పాటు మరో 50 మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అలాగే వీరపురం గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు 20 మంది గులాబీ గుటికి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే గ్యారెంటీగా మోసపోతామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నాగర్ దొడ్డి వెంకట్రాములు, జిల్లా గ్రంథాలయ



సంస్థ చైర్మన్ రామన్ గౌడు, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్,ఎంపీపీ ప్రతాప్ గౌడ్, సర్పంచ్ మన్యం,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్ : మండలంలోని చర్ల గార్లపాడు గ్రామానికి చెందిన సింగల్ విండో డైరెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి, పలువురు నాయకులు బీఆర్ ఎస్ అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై సోమవారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో



చేరారు. ఈ సందర్భంగా వారికీ ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని దీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి, ఎంపీపీ రాజారెడ్డి, సత్యరెడ్డి, విక్రమ్ సింహరెడ్డి, వెంకట్రాముడు పెద్దపల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే గద్వాల అభివృద్ధి

- ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి



గట్టు : బీఆర్ఎస్‌తోనే గద్వాల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి అన్నారు. ఇంటింటికీ కృష్ణన్న ప్రచారంలో భాగంగా సోమవారం మండల ంలోని తప్పెట్ల, మొర్సు గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే తనయుడు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటికీ కృష్ణన్న ప్రచార యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తనయుడికీ సర్పంచ్ , బీఆర్ఎస్ నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బండ్ల సాయి సాకేత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి సర్పంచ్ బీఆర్ఎస్ పార్టీలోకి రావడం శుభ పరిమాణం అన్నారు. సర్పంచ్ ఆధ్వర్యంలో అన్ని విధాలుగా గ్రామం అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని, మరింత అభివృద్ధికి మరొసారి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అవకాశం కల్పించాలని గ్రామస్తులను కోరారు. నవంబర్ 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎంగా కేసీఆర్‌ని, ఎమ్మెల్యేగా బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ ,ఎంపీపీ జె. విజయ్ కుమార్, సర్పంచ్ కృష్ణయ్య గౌడ్, ఎంపీటీసీ పారిజాతమ్మ ,ఉప సర్పంచ్ దేవమ్మ ,గట్టు మండల సర్పంచులు, ఎంపీటీసీలు, సింగల్ విండో డైరెక్టర్లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, అంగడి బసవరాజ్, విజయ్, బల్గేరా రామకృష్ణ నాయుడు, వెంకటేష్, గద్వాల తిమ్మప్ప అశోక్ కుమార్, గొర్ల చిన్న నరసింహులు, పెద్దబావి తిమ్మప్ప, పోలీస్ తిమ్మప్ప, దేవప్ప ఆలీ బాబు, నర్సింహాలు, బజారి గద్వాల్ తిమ్మప్ప, అశోక్ కుమార్, గొర్ల చిన్న నరసింహులు, పెద్దబావి తిమ్మప్ప, పోలీస్ తిమ్మప్ప దేవప్ప ఆలీ బాబు, నూకన్నా, నర్సింహాలు,బజారి, ఎర్ర నర్సింహులు, ఆంజనేయులు, గోవిందు, నవీన్, యూత్ మండల అధ్యక్షులు సంతోష్ , ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆనంద్,కార్యకర్తలు,మహిళలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ఎన్నికల ప్రచారం



నారాయణపేటటౌన్ : నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని వార్డ్ నెంబర్ 9లో పళ్ల హరిజనవాడలో సోమవారం ఎమ్మెల్యే సతీమణి స్వాతి రెడ్డి వార్డు కౌన్సిలర్, బీఆర్ఎస్ నాయకులు ఇంటింటీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతి రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్, పై కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన నేతలు చేస్తున్న విష ప్రచారాన్ని నియోజకవర్గంలో అన్ని స్థాయిల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఎక్కడిక్కడ తిప్పికొడుతున్నారని అన్నారు. ఈ 9 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో జరిగిన ప్రగతి అభివృద్ధి, సంక్షేమ పథకాలు ముందుకు దూసుకు పోతున్నాయని పేర్కొన్నారు. అలాగే వార్డ్ నెంబర్ 6 లో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కన్నా జగదీష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీసీ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నా జగదీష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులను చూసి ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ వార్డు కౌన్సిలర్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రచారాన్ని అడ్డుకున్న గ్రామస్తులు



మరికల్ : మండలంలోని మద్వార్‌లో సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కళాకారుల నిర్వహించిన ప్రచార వాహనాన్ని మద్వార్ గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రామానికి చేసిన అభివృద్ధి చూపించిన తర్వాతనే ప్రచారం చేయాలని అన్నారు. గృహలక్ష్మి, దళిత బంధు, బీసీ బందు, ఎంతమందికి ఇచ్చారని నిలదీశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎన్ని కట్టించారని, కొత్త రేషన్ కార్డులు, దళితులకు మూడు ఎకరాల భూమి ఏది, పేదలకు చేసిన అభివృద్ధి శూన్యం అని అన్నారు.గ్రామంలో ప్రచారం చేసేది లేదంటూ, దళిత బంధు, గృహ లక్ష్మి, పార్టీ నాయకులకు ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రచారానికి వచ్చిన కళాకారులను వెనక్కి పంపారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమం సాధ్యం

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సరిత
- కొనసాగుతున్న ఎన్నికల ప్రచారం

గట్టు : కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరిత అన్నారు. సోమవారం పల్లె పల్లెన కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో బాగంగా మండలంలోని బల్గేర, మిట్టదొడ్డి గ్రామాలలో సోమవారం కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరిత పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పంచాయతీ, అంగన్‌వాడీ, పశువుల దవఖానా భవనాలు లేవని, బీటీ రొడ్డు, పాఠశాలల్లో టీచర్ల కొరత, తాగునీరు తదితర సమస్యలను ప్రజలు కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి దృష్టికి తీసుకు వచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరిత మాట్లాడుతూ గత పాలకులు తమ కుటుంబాల అభివృద్ధి కోసం పనిచేశారని, ప్రజలకు సంక్షేమం కోసం పాటు పడలేదని అన్నారు. బడుగు, బలహీన వర్గాల బహుజన బిడ్డగా కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలు ఉన్నానని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీలు పదేళ్ల కాలం అధికారంలో ఉండి చేసిందేమి లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ, రైతు బంధు ఏటా ఎకరానికి రూ.15 వేలు, కౌలు రైతులకు రూ.12 వేల పెట్టుబడి సాయం, ఇందిరమ్మ ఇంటికి రూ.5 లక్షలు, రూ.500 లకు సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తదితర సంక్షేమ పథకాలను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గంజిపేట్ శంకరన్న, మధుసూదన్ బాబు,బండ్ల రాజశేఖరరెడ్డి, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు నల్లారెడ్డి,లత్తిపురం వెంకట్రామిరెడ్డి, మండల అధ్యక్షుడు వెంకటేష్, అల్వాల రాజశేఖరరెడ్డి,మాజీ ఎంపీపీ గోవింద్,మాజీ ఎంపీటీసీ అలివేలమ్మ కృష్ణారెడ్డి, విఠలాపురం మాజీ ఎంపీటీసీ షేక్షావలి, ఎంపీటీసీ లోకన్న, వెంకటశేషయ్య ఆచారి, నమ్మం నర్సింహులు, మహబూబ్,సిద్దయ్య, పరుశ రా ముడు, సలీం,చర్ల గార్లపాడు గ్రామ నాయకులు బోయ నరసిం హులు, మల్లికార్జున్ గౌడ్, బోయ ఆంజనేయులు, జనార్దన్‌గౌడ్, బోయ ఎర్రన్న, వెంకటన్న గౌడ్, బోయ వెంకట్రాములు, చిప్పదొడ్డి పెద్ద గోవింద్, ఆంజనేయులు, రామకృష్ణ, హన్మంతు, మద్దిలేట్టి, నాగన్న, నీలిపల్లి సర్పంచ్ ప్రకాష్, ఎంపీటీసీ శివారెడ్డి,



తాటికుంట సర్పంచ్ ఆంజనేయులు, ఎల్కూర్ ఉప సర్పంచ్‌నరిసింహులు, పాల్వాయి భాస్కర్ రెడ్డి, అయ్యప్ప, కుమార్, శివ, అమరా వాయి తిమ్మప్ప, ధోని ఆంజనేయులు, ఇమ్మానేయిల్, నాగర్ దొడ్డి రాము, సవారీ, సద్దనోముపల్లి గోపాల్, పెదొడ్డి రామకృష్ణ, మల్దకల్ ఉప సర్పంచ్ సిక్కిల మల్దకల్, కిష్టన్న, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,కొత్త గణేష్,షాష, శివన్న తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్: మండలంలోని విఠలపురం, చర్ల గార్లపాడు, చిప్పదొడ్డి గ్రామాల్లో పల్లె పల్లెన కాంగ్రెస్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. చర్ల గార్లపాడు గ్రామంలో పంచాయతి, అంగన్‌వాడీ, పశువుల దవఖాన భవనాలు లేవని, బిటి రొడ్డు, పాఠశాలలలో టీచర్ల కొరత, తాగునీటి సమస్యలను సరితమ్మ దృష్టికి తీసుకు వచ్చారు.మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గంజిపేట్ శంకరన్న, మధుసూదన్ బాబు,బండ్ల రాజశేఖరరెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు నల్లారెడ్డి, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, మండల అధ్యక్షుడు వెంకటేష్, అల్వాల రాజశేఖరరెడ్డి, మాజీ ఎంపీపీ గోవింద్, మాజీ ఎంపీటీసీ అలివేలమ్మ కృష్ణారెడ్డి, విఠలాపురం మాజీ ఎంపిటీసి షేక్షావలి,ఎంపిటీసి లోకన్న, వెంకటశేషయ్య ఆచారి, నమ్మం నర్సింహులు, మహబూబ్, సిద్దయ్య, పరుశరాముడు, సలీం, చర్ల గార్లపాడు గ్రామ నాయకులు బోయ నరసింహులు, మల్లికార్జున్ గౌడ్, బోయ ఆంజనేయులు, జనార్దన్ గౌడ్, బోయ ఎర్రన్న,వెంకటన్న గౌడ్, బోయ వెంకట్రాములు,చిప్పదొడ్డి పెద్ద గోవింద్, ఆంజనేయులు, రామకృష్ణ, హన్మంతు, మద్దిలేట్టి, నాగన్న, నీలిపల్లి సర్పంచ్ ప్రకాష్, ఎంపీటీసీ శివారెడ్డి, తాటికుంట సర్పంచ్ ఆంజనేయులు, ఎల్కూర్ ఉప సర్పంచ్ నరిసింహులు, పాల్వాయి భాస్కర్ రెడ్డి, అయ్యప్ప, కుమార్, శివ,అమరా వాయి తిమ్మప్ప, ధోని ఆంజనేయులు, ఇమ్మానుయేల్, నాగర్ దొడ్డి రాము, సవారీ, సద్దనోముపల్లి గోపాల్, పెదొడ్డి రామకృష్ణ, మల్దకల్ ఉప సర్పంచ్ సిక్కిల మల్దకల్, కిష్టన్న, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, కొత్త గణేష్, షాష,శివన్న తదితరులు పాల్గొన్నారు.



అసెంబ్లీ ఎన్నికలపై అవగాహన

- ఆర్డీవో చంద్రకళ

ఉండవల్లి : అల్లంపూర్ అసెంబ్లీ కాన్స్టిట్యూషన్ పై వివిధ పార్టీల రాజకీయ నాయకులకు అవగాహన కల్పించేందుకుసమావేశాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం అలంపూర్ చౌరస్తా లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో అలంపూర్ నియోజకవర్గంలోని తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది అధికారులతో వివిధ పార్టీల నాయకులతో కలిపి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ. ఎన్నికల నామినేషన్‌కు ఆసన్నమైనదని, ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు వివిధ పార్టీల ఈ కార్యకర్తలు అవగాహన కల్పించేందుకు సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా తప్పిపోయిన వాళ్లుంటే ఓటర్‌నమోదు చేసుకోవడానికి మంగళవారం నాటికి చివరి అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల్లోని తహసీల్దార్‌లు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు వేయించండి

- పశువైద్యాధికారి శిరీష

ఉండవల్లి : పశువులకు టీకాలు తప్పనిసరిగా వేయించాలని పశువైద్యాధికారి శిరీష అన్నారు. సోమవారం మండల పరిధిలోని బొంకూరు మారమునగాల గ్రామాల్లోని గొర్రెలకు 2200, పశువులకు 180 వాటికి పీపీఆర్ ఇంజక్షన్లు వేసినట్లు తెలిపారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఈ కార్యక్రమం ఉంటుందని మంగళవారం కూడా యధావిధిగా ఈ కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది మాసం భాష గోపాల మిత్ర బృందం పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక



నారాయణపేటటౌన్ : నారాయణపేట మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి తో పాటు వారి స్వగ్రామం ఏక్లాస్ పూర్ గ్రామానికి చెందిన ముఖ్య నాయకులు అంజప్ప, మల్లేష్, బైండ్ల అశోక్, ముస్లే పల్లి రాజు, ఎండీ వజీర్, ఇమాం, పీ.రాములు, జోర్రు వెంకటయ్యలతో పాటు దాదాపు 90 మంది బీ ఆర్ఎస్ , టీడీపీ,నిరుద్యోగులు జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం (సీవీఆర్ భవన్) లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికీ పార్టీ కండు వా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు శివారెడ్డి, జిల్లా యూత్ అధ్య క్షుడు కోట్ల.రవీందర్ రెడ్డి, అఖిల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు జోగు ఉషప్ప, తిమ్మప్ప, తారక్, బోయ శరణప్ప, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

కల్వకుర్తిలో బీఆర్ఎస్ కు బిగ్ షాక్.!

13 మంది సర్పంచ్ లు, ఇద్దరు ఎంపీటీసీలు రేవంత్ సమక్షంలో చేరిక



కల్వకుర్తి : కల్వకుర్తి నియోజకవర్గంలో అధికార బీఆర్ఎస్ పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగులుతుంది. ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎంపిక అయిన నాటి నుంచి నియోజకవర్గంలోని వివిధ మండలాల చెందిన ఎంపీపీ లు, జడ్పీటీసీలు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నిన్న మొన్నటి వరకు అధికార పార్టీకి బలంగా ఉన్న వెల్దండ మండలం సోమవారం ప్రజాప్రతినిధుల చేరికతో పూర్తిగా బలహీనంగా మారింది. సింగిల్ విండో వైస్ చైర్మన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంజీవ్ యాదవ్ ఆధ్వర్యంలో మండలానికి చెందిన 12 మంది సర్పంచ్ ల తో పాటు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భూపతిరెడ్డి, ఇద్దరు ఎంపీటీసీలు మరికొంతమంది అధికార పార్టీ ముఖ్య నాయకులు టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కల్వకుర్తి మండలంలోని బెక్కెర గ్రామ సర్పంచ్ పాండురంగారెడ్డి తో పాటు అధికార పార్టీ సీనియర్ నాయకులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు రోజురోజుకు కాంగ్రెస్ పార్టీలో చేరడం అధికమవుతుండడంతో అధికార పార్టీకి చెందిన ముఖ్య నాయకులు కలవర పడుతున్నారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సొంత ప్రాంతం కల్వకుర్తి కావడంతో ఆయన చక్రం తిప్పుతూ అధికార పార్టీ ప్రజా ప్రతినిధులను దాదాపు 70 శాతానికి పైగా కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. మరి కొంతమంది అధికార పార్టీ నాయకులు కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.



చేరికలు బహిరంగం... మంతనాలు రహస్యం

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలో ఎన్నికల వాతావరణం నెలకొంది. రాజకీయ పార్టీలన్నీ ప్రజల చుట్టూ తిరుగుతున్నారు. 2023 లో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 12 నియోజకవర్గాల్లో గెలుపొందింది. ఇప్పుడు 12 నియోజకవర్గాలలో అధికార పార్టీ బిఆర్ఎస్ కాంగ్రెస్ లు తమ అభ్యర్థులను బరిలో నిలిపారు. నామినేషన్ల ప్రారంభానికి మరో నాలుగు రోజులు మాత్రమే ఉంది. నాయకులు ఓటర్లను తమ వైపు తిప్పుకోవడానికి చేస్తున్నారు. ప్రధానంగా బీఆర్ఎస్ నాయకులు చేయని ప్రయత్నాలు లేవు. మొదట పాదయాత్రలు చేసి ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నం చేశారు. ఇప్పుడు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా కుల వర్గ సామాజిక రంగాల వారిని కలిసే ప్రయత్నం చేస్తున్నారు. ఒకే వర్గం వారిని కూర్చోబెట్టి రహస్యంగా మంతనాలు జరుపుతున్నారు. వారికి ఏమి కావాలో తెలుసుకొని హామీలు ఇస్తున్నారు. నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే వాసవి ఆర్యవైశ్య భవనానికి కోటి రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చిన సమాచారం. ఇంకా అనేక సామాజిక వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు వ్యక్తిగతంగా సహాయం చేస్తానని హామీ ఇస్తున్నారు. ముఖ్యంగా ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నారు. ఉద్యోగస్తులు ఉపాధ్యాయ సంఘాలు కుల సంఘాలు కార్మిక సంఘాలు మహిళలు యువజనులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారి సమస్యలను అడిగి తెలుసు కుంటున్నారు. ముఖ్యంగా జర్నలిస్టులతో సైతం ఆత్మీయ సమ్మేళనాలు జరిపి వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం విశేషం. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ సైతం ఓటర్లను ప్రభావితం చేసే కార్యక్రమాలు చేస్తున్నారు. గ్రామాలు చుట్టూ తిరుగుతూ రాత్రి 11:00 వరకు ఓటర్లను కలుస్తున్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను అడగడుతూ గ్రామాలలో ప్రచారం నిర్వహిస్తున్నారు. మూడెకల సాగు భూమి నిరుద్యోగులకు భృతి దళిత బంధు రెండు పడకల గదుల నిర్మాణం విషయంలో అధికార పార్టీ పూర్తిగా విఫలమైందని విమర్శలు చేస్తున్నారు. గంటల తరబడి రహస్యంగా మంతనాల జరిపి గ్రామ రచ్చబండ దగ్గర బహిరంగంగా సభలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ సభలలో ప్రభుత్వ వైఫల్యాలు ని అడగడుతూ తమకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈసారి ఓటర్ మొగ్గు ఎక్కడ ఉందో వారికే టికెట్ కేటాయించాలని ప్రచారం చేసుకుంటున్నారు. అయితే ఎమ్మెల్సీ కూచుకుల దామోదర్ రెడ్డి కుమారుడు రాజేష్ రెడ్డి ఎంపిక పట్ల నాగం జనార్ధన్ రెడ్డి అలకతో బీఆర్ఎస్‌లో కలిసి పోయారు. ముఖ్యంగా వనపర్తి లో ఎంపీపీ మెగా రెడ్డినీ కాదని చిన్నారెడ్డికి ఇవ్వడంతో అగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. జడ్చర్ల నారాయణపేట దేవరకద్ర మహబూబ్‌నగర్ లోను వ్యతిరేకత ఉంది. అగ్రహావేషాలు సద్దుమణిగి కాంగ్రెస్ పార్టీ ఏ మేరకు విజయం సాధిస్తుందో చూడాలి.

పగిలిన సీసాలు..

విద్యార్థుల అవస్థలు

- కొండనాగుల ప్రాథమిక పాఠశాల పాఠశాల ఆవరణలో ..
- గేటు లేని అసంపూర్తి ప్రహరి గోడ
- పట్టింపు లేని విద్యాధికారులు
- తాగుబోతుల పనే ఇది..



నవతెలంగాణ -బల్మూరు

బల్మూరు మండల పరిధిలోని కొండనాగుల ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిత్యం పగిలిన సీసా పెచ్చులను విద్యార్థులు ఏరడం పరిపాటి. ప్రతిరోజు ముందుగా వచ్చిన విద్యార్థులు ప్రార్థన సమయానికి ముందే సీసా అధ్యక్షులను జాగ్రత్తగా ఏరి దూరం పడ వేస్తుంటారు. చిన్నపిల్లలు చూడకుండా తొక్కినట్లయితే కాలికి గుచ్చుకొని గాయాలయితే ఇబ్బందులు పడతారని పెద్ద పిల్లలకు ఈ బాధ్యతను అప్పజెప్తారు. విద్యార్థులను ఈ విషయమై అడగ ముందుగా వచ్చినవారము ఎవరైనా ఈ సీసా అధ్యక్షులను వేరువేయాలని మా సారొళ్ళు చెప్తారని విద్యార్థులు తెలిపారు. స్వీపర్లు ఎవరు లేరా అంటే ఎవరున్నారో తెలవదు మేమైతే ఎరివేస్తామంటూ చిన్నారి విద్యార్థులు సమాధానం ఇస్తున్నారు.

పాఠశాలకు చుట్టూ ప్రహరీ గోడ ఉన్నప్పటికీ.. అసంపూర్తిగా గేటు లేకుండా ఉన్నదని అందుకే ఇలాంటి సంఘటనలు రాత్రులందు ఎవరో గుర్తు తెలియని వారు చేస్తుంటారని గ్రామస్తులు యువకులు అభిప్రాయపడు తున్నారు. కాంపౌండ్ పూర్తిచేసి గేటు పెట్టినట్లయితే కొంతవరకు ఇలాంటి సంఘటనలు జరగవని గతంలో విద్యార్థి సంఘాల వారు కూడా ఉపాధ్యాయులతో సంబంధిత అధికారులతో తెలిపినట్లు చెప్పారు.

ప్రభుత్వ పాఠశాల విద్య వ్యవస్థల పట్ల పాలకులకు చిత్తశుద్ధి లేకనే పాఠశాల విద్య నీరుగారుతోందని ప్రతిపక్షాల వారు విద్యార్థి సంఘాల వారు ఆరోపిస్తుంటారు. కొన్ని పాఠశాలలను చూసినట్లయితే అదే నిజం అనిపిస్తుంది అని పలువురు విద్యాభిమానులు యువకులు అభిప్రాయపడతారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని గొప్పలు చెప్పుకుంటుందని అది ఆచరణలో సాధ్యం కాదని కొన్ని పాఠశాలలో చూస్తే నిజమని చెప్పవచ్చని అంటున్నారు. పాఠశాలల్లో కనీస వసతులు ఉండవని విద్యార్థులు ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రభుత్వం వారు అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఎన్ని ఆరోపణలు వచ్చినా మౌనం వహిస్తుంటారని ఇది ఎంతవరకు సమంజసం అని పలువురు ప్రశ్నిస్తారు. మండలంలోని కొండనాగుల ప్రాథమిక పాఠశాలలో నెలకొన్న పరిస్థితులు ఉన్నాయి.





ముందుగా వస్తున్న చిన్నారి విద్యార్థులు సీసా అభ్యర్థులు తక్కినట్లయితే కాళ్లకు ముచ్చుకొని ప్రమాదం జరగవచ్చని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయ సిబ్బంది గానీ విద్యాధికారులు గాని ఈ విషయమై నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు విచారణ వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత జిల్లా విద్యాధికారులు స్పందించి పాఠశాల ప్రహరీ పనులతో పాటు గేటును కూడా పూర్తి చేయాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా రాత్రి సమయానందు పాఠశాల గ్రౌండ్లోకి తాగుబోతులు వచ్చి మద్యం తాగుతూ చివరికి సీసాలను పగలగొట్టి చిందరవంతం చేసి పోతారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది ముమ్మాటికి తాగుబోతుల పని అయి ఉంటదని పాఠశాలకు ప్రహరీ గేటు ఉన్నట్లయితే తాగుబోతులు గేటు లోపలికి రారని విద్యార్థులకు సీసా బెచ్చుల ప్రమాదం ఉండదని అభిప్రాయపడుతున్నారు. సంబంధిత విద్యాధికారులు స్పందించి పాఠశాల ప్రహరీ గేర్లు త్వరలో పూర్తి చేయాలని కోరుతున్నారు.

బీసీలు బిచ్చగాళ్లు కాదు దేవరకద్రలో నా సత్తా చూపిస్తా

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రదీప్ గౌడ్
- పార్టీ కార్యాలయంలో అనుచరులు రచ్చ రచ్చ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

నాకు రాజకీయ అవగాహన వచ్చిన నాటి నుండి ఒకే పార్టీలో ఒకే సిద్ధాంతాన్ని నమ్మి సర్పంచ్ మొదలుకొని జడ్పిటిసి వరకు కాంగ్రెస్ జెండా మోసిన బీసీ నేత బిచ్చగాడు కాదని దేవరకద్ర నియోజకవర్గంలో రెబల్ అభ్యర్థిగా నిలబడి నా సత్తా చూపిస్తా అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రదీప్ గౌడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు సర్వేల పేరుతో నాకు టికెట్ కేటాయించకుండా కొన్ని రోజుల ముందే పార్టీలోకి వచ్చిన జి మధుసూదన్ రెడ్డికి ఎలాంటి టికెట్ ఇస్తారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ప్రతిపక్ష పార్టీల నుంచి దాడులు కేసులు ఎదుర్కొని ఆస్తులు అమ్ముకొని పార్టీని బతికించు కుంటూ వస్తే బీసీ అనే నాకు టికెట్ ఇవ్వలేదని ఆరోపించారు. టికెట్ ఇవ్వమని రాష్ట్ర కేంద్ర నాయకుల గడపలు తొక్కిన గంటల తరబడి వేడుకున్న ఎంత డబ్బు ఖర్చు పెట్టడానికి సిద్ధమని చెప్పినా నాకు టికెట్ కేటాయించలేదని కన్నీళ్ల పర్వతం అయ్యారు. ఎన్నికల ముందు వచ్చి ఎన్నికల తర్వాత కనిపించకుండా పోయే నాయకులకే రాష్ట్ర పార్టీ అధిక ప్రాధాన్యత ఇచ్చిందని వారు ఆరోపించారు. ఉమ్మడి 14 జిల్లాలోని సీట్లకు నలుగురు మాత్రమే కాంగ్రెస్ నాయకులని మిగతా వారందరూ బయటికి వెళ్లి కొన్ని రోజుల ముందు వచ్చిన వారికి ఎలా టికెట్ ఇచ్చారని వారు ప్రశ్నించారు. నవంబర్ మూడవ తేదీ లోపు దేవరకద్ర నియోజకవర్గ అభ్యర్థి జి మధుసూదన్ రెడ్డి మార్చకపోతే కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థి గాని వరిలో నిలబడతానని నా సత్తా చూపిస్తానని వారు అన్నారు. ప్రదీప్ గౌడ్ కు టికెట్ కేటాయించకపోవడంతో ఆగ్రహం లో ఉన్న పార్టీ కార్యకర్తలు కార్యాలయంలోని ఫర్నిచర్ ను ధ్వంసం చేశారు స్థానిక స్థానికేతర్ల మధ్య కొంత ఘర్షణ మాత్రం వాతావరణం నెలకొన్నది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు జివి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు సిద్ధం చేయాలి

వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశం





నవ తెలంగాణ- వనపర్తి

వానాకాలం వరి ధాన్యం సేకరణకు కొనుగోలు కేంద్రాలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం ఐ.డి. ఒ.సి ప్రజావాణి హాల్లో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఐ.కే.పి., పి. ఎ.సి.ఎస్ వరి ధాన్యం కొనుగోలు ఇంఛార్జి లు, వ్యవసాయ శాఖ అధికారులతో ధాన్యం కొనుగోలుపై సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. త్వరలో రైతులు వరి కోతలు ప్రారంభం అవుతాయని, రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. ఈ సారి ఎ గ్రేడ్ రకం వరికి క్వింటాలుకు రూ. 2203/- లు సాధారణ రకం ధాన్యానికి రూ. 2183/- ఇవ్వడం జరిగిందన్నారు. వానాకాలం సాగు ద్వారా జిల్లాలో 4.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని అంచనాలు వేయడం జరిగిందన్నారు. రైతులు పండించిన మొత్తం ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసేవిధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అయితే అందుకు ఒక ప్రణాళిక ఉండాలని సూచించారు. ఐ.కే.పి., సహకార సంఘం ద్వారా జిల్లాలో సరిపడా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వరి కోతను రైతులు అందరూ ఒకేసారి కాకుండా విడతలవారీగా వరికోత చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ విస్తీర్ణాధికారులను సూచించారు. ముందు కోత చేసే వారికి ముందుగా టోకెన్ లు ఇవ్వాలని తెలిపారు. ధాన్యం లారీని ఏ మిల్లుకైతే ముందుగా ట్యాగింగ్ చేశారో అదే మిల్లుకు వెళ్ళాలని అలా కాకుండా వేరే మిల్లుకు వెళితే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో తేమ శాతం కొలిచే యంత్రాలు, టార్పలిన్ లు, గన్ని బ్యాగులు, రైతులకు తాగునీరు, మరుగుదొడ్లు, వంటి సౌకర్యాలు ఉండాలని ఆదేశించారు. ఏరోజుకు ఆరోజు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఒ.పి.యం.ఎస్ ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని, తద్వారా రైతులకు డబ్బులు సకాలంలో అందేవిధంగా వీలు ఉంటుందన్నారు. తాలు ఎక్కువగా ఉండకుండా వరి ధాన్యాన్ని తూర్పారబెట్టడం, యంత్రాల ద్వారా కోత చేసేటప్పుడు ఫ్యాన్ విధిగా నడిపించడం , ఎండలో ఆరబెట్టడం జరిగేవిధంగా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. తేమ శాతం 17 కు మించకుండా బాగా ఆరబెట్టిన ధాన్యం తీసుకురావాలని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట నష్టపోకుండా ఉండేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రం లోతట్టు ప్రాంతం లో కాకుండా ఎత్తైన , చదునైన ప్రాంతం లో ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ యస్. తిరుపతి రావు, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్, సివిల్ సప్లై అధికారి కొండల్ రావు, డీసీఓ. రఘునాథ రావు, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎస్. స్వరన్ సింఘ్, అడిషనల్ డి. ఆర్.డి. ఒ రేణుక, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీర్ణాధికారులు, ఐ.కే.పి కేంద్రాల ఇంఛార్జి లు, కోఆపరేటివ్ శాఖ కొనుగోలు కేంద్రాల ఇంఛార్జి లు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కే పట్టం కట్టాలి : ఎమ్మెల్యే బీరం

నవతెలంగాణ- కోడేరు

రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ కే పట్టం కట్టాలని కొల్లాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు ప్రతి గడపకి అందాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న నాటకాలను ప్రజలు నమ్మరని ఆయన అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి పేదవాడిని దృష్టిలో ఉంచుకొని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మద్దతును కూడగట్టుకున్నదని ఆయన కొనియాడారు. కాబట్టి ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఘనవిజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఎవరు ఎన్ని మాటలు చెప్పినా నమ్మకూడదని మళ్లీ బీఆర్ఎస్ కు ఓటు వేయాలని సూచించారు. ఆయా పార్టీల నాయకులు వస్తే రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూపించి చెంపపెట్టులా ఎదురు తిరగాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 60 ఏళ్లుగా పాలించి ఉద్ధరించిందేమీ లేదని అదే బిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేని అభివృద్ధిని పదేళ్లలో చేసి చూపెట్టిందన్నారు. ప్రజలు కాంగ్రెస్ నాయకుల మాయమాటలకు మోసపోవద్దని కర్ణాటకలో ప్రజలు మోసపోయి కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టి ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అవే పరిస్థితులు తెలంగాణలో దాపురించకూడదని అందుకోసం ప్రజలంతా ఏకమై బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ఆయన సూచించారు. కొల్లాపూర్ నియోజక వర్గంలో గత 20 ఏళ్లుగా ఏమీ అభివృద్ధి జరగలేదని ఆయన అన్నారు. ఐదేళ్ల కాలంలో ఎవరికి ఏ ఇబ్బంది కలిగిన తోడుగా ఉన్నానని ఈసారి కూడా భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఒకసారి అవకాశం కల్పిస్తే కొల్లాపూర్ నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా తీర్చిదిద్ది అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన అన్నారు. అనంతరం ఆయా పార్టీలకు చెందిన పలువురిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దు రెడ్డి రఘువర్ధన్ రెడ్డి, సర్పంచ్ వెంకటస్వామి, మండల అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం, కొండ సుధాకర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, విండో డైరెక్టర్లు పాల్గొన్నారు.



వనపర్తి పేరును రాష్ట్ర స్థాయిలో నిలబెట్టా

- రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- 4వ వార్డు కు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు మహిళలు పార్టీలో చేరిక






నవతెలంగాణ- వనపర్తి

ప్రజలకు ఏం కావాలో గ్రహించి అభివృద్ధి పనులు చేసుకుంటూ పని చేస్తే ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రజలిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నానని, వనపర్తి పేరును రాష్ట్ర స్థాయిలో నిలబెట్టానని మంత్రి చెప్పారు. దేశంలో వ్యవసాయిక జిల్లాగా వనపర్తిని అగ్రస్థానంలో ఉంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని తెలిపారు. జిల్లా కేంద్రం 4వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ నాయకులు మునికుమార్, బాలరాజు ఆధ్వర్యంలో సోమవారం మంత్రి నివాస గృహంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన 30 మంది యువకులు , మహిళలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ముందుగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. చేస్తున్న అభివృద్ధి నిత్యం గమనిస్తున్నామని, ఇంత అభివృద్ధి చేసే నాయకుడి వెంట మేమంతా నడవాలని ఉద్దేశ్యం తో పార్టీలో చేరడం జరిగిందని అభివృద్ధి లో భాగస్వాములం అవుతామని టిఆర్ఎస్ లో చేరిన నాయకులు అన్నారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సమయాన్ని వృధా చేయకుండా ఎంత వేగంగా పని చేస్తే అంత వేగంగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ప్రజలకు ఎం కావాలి ఎం చేయాలో ముందు చూపుతో ప్రణాళికలను సిద్ధం చేసుకుని పనులు చేయడం వల్లనే అభివృద్ధి మీ ముందర కనిపిస్తుందని, మాటలు చెప్పడం రాదు పని చేయడం నా పని మంత్రి నిరంజన్ రెడ్డి వివరించారు. వనపర్తి ని విద్యాపర్తిగా మార్చడంతో పాటు మెడికల్, ఇంజనీరింగ్, నర్సింగ్ , మత్స్య, వ్యవసాయ కళాశాలను తీసుకుని రావడం వల్ల ఉన్నత విద్య కోసం బయటి ప్రాంతాలకు వెళ్లకుండా జిల్లా కేంద్రంలో నే అభ్యసించవచ్చునని మంత్రి వివరించారు. చేయాలన్న సంకల్పం ఉంటే వనపర్తి అభివృద్ధి ఇంత వేగంగా అభివృద్ధి చేయవచ్చని చేసి చూపించానని మంత్రి గుర్తు చేశారు. పాత కొత్త నాయకులు అందరు కలిసి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ గారు, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, కౌన్సిలర్లు బండారు కృష్ణ, కో అప్షన్ సభ్యులు ఇమ్రాన్, మండల యువజన సంఘం అధ్యక్షుడు చిట్యాల రాము, నాయకులు రామస్వామి, బొడ్డుపల్లి సతీష్ కుమార్, చేరిన వారిలో శివ కుమార్, వెంకటేష్, విజయ్, వెంకటేష్, యాదగిరి, శ్రీకాంత్, భీమ్ నాయక్, రమేష్ దశరతమ్మ, అంజలి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు ప్రజాభేరి సభను విజయవంతం చేద్దాం : ఎంపీపీ



పెద్దకొత్తపల్లి : ఈనెల 31వ తేదీన కొల్లాపూర్ పట్టణంలో జరిగే పాలమూరు ప్రజా బేరి సభను విజయవంతం చేయాలని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కొల్లాపూర్ పట్టణంలోని పెంట్లవెల్లి రోడ్డులో 3 గంటలకు పాలమూరు ప్రజా బేరి సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రజా బేరి సభకు ప్రియతమ నేత ప్రియాంక గాంధీ ముఖ్యఅతిథిగా వస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ చేయబోయే సంక్షేమ పథకాలను కూడా వివరిస్తారని ఇట్టి సభను మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రాహుల్ గాంధీ సభను జయప్రదం చేయండి

కల్వకుర్తి టౌన్: కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ నవంబర్ 1న కల్వకుర్తి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని, ఆయన సభను జయప్రదం చేయాలని సిడబ్ల్యూసి సభ్యులు వంశీచంద్ రెడ్డి కోరారు. పట్టణ సమీపంలోని బిఎస్ఎన్ఎల్ గ్రౌండ్ లో ఆయన మీడియా సమావేశంలో కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి మాట్లాడారు. మధ్యాహ్నం రెండు గంటలకు రాహుల్ గాంధీ కార్నర్ సమావేశంలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. రాహుల్ గాంధీ సభకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, వెంకటయ్య యాదవ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, భూపతి రెడ్డి, సంజీవ్ యాదవ్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

హస్తం గూటికి... అధికార పార్టీ సర్పంచులు

వెల్దండ : మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు యెన్నం భూపతిరెడ్డి తోపాటు మండల పరిధిలోని 12 మంది సర్పంచులు , పోతే పల్లి ఎంపిటిసి చిట్టి కదురం , మాజీ ఎంపిపి జయా ప్రకాష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవి నాయక్ , మండల ముఖ్య నాయకులు సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. మా వాహనాలలో ర్యాలీగా హైదరాబాద్ రేవంత్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కశిరెడ్డి నారాయణరెడ్డి ,జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ , మండల పార్టీ అధ్యక్షులు మూడవత్ మోతిలాల్ నాయక్, సింగిల్ విండో వైస్ చైర్మన్ వావిళ్ల సంజీవ్ కుమార్ యాదవ్ ,కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి ,మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ , వెంకట్ రెడ్డి , సాయి రెడ్డి , శేఖర్ , శ్రీనివాస్ యాదవ్ , పుల్లయ్య , మధుసూదన్ రెడ్డి ,అంజయ్య , మధుసూదన్ రెడ్డి రవీందర్ రావు , అలీ, నెంట రాజు ,నాగేష్ నిజాం,అఫ్రోజ్, అవినాష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు కల్పించాలి

ఊరుకొండ : శాసనసభ ఎన్నికల్లో ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అన్ని సౌకర్యాలు కల్పించాలని మహబూబ్నగర్ జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. సోమవారం ఊరుకొండ మండల పరిధిలోని రేవల్లి, ఉరుకొండ పేట గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను నోడల్ అధికారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పోలింగ్ కేంద్రంలో మంచినీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్స్, ర్యాంపులు వర్కింగ్ కండిషన్ లో ఉండాలని కార్యదర్శులకు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

బల్మూరు:మండలంలోని వివిధ గ్రామాలలో పోలింగ్ బూతులను సోమవారం ఎంపీడీవో దేవన్న పరిశీలించారు. ఈ సందర్భంగా 173, 174 ,175, 176,177, 178 నెంబర్ల బూతులను పరిశీలించి అక్కడ ఉన్న వసతులను కిటికీలను తలుపులను పరిశీలించడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. బూతుల ఆవరణలో చుట్టుపక్కల ప్రదేశాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను పరిశీలించినట్లు తెలిపారు.

చిక్కుడు వంశీకృష్ణని గెలిపించాలి

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండలంలోని పెనిమిళ్ల గ్రామంలో సోమవారం కాంగ్రెస్ ఎన్నికల ఇంటింటా ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మద్దతుగా పెనిమిళ్ల గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారు.చిక్కుడు వంశీకృష్ణని అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

కాంగ్రెస్ పార్టీలోకి కొనసాగుతున్న వలసలు



కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి జూపల్లి సమక్షంలో నియోజకవర్గ నుంచి వివిధ గ్రామాల నుంచి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్ర మంలో పాన్ గల్ గ్రామ ఎంపీటీసీ , మండల, ఆయా గ్రామాల ఇతర ప్రస్తుత,మాజీ ప్రజాప్రతినిదులు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ

తెలకపల్లి : మండల పరిధిలోని గౌరారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలకు చెందిన కుటుంబ సభ్యులను సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. గ్రామానికి చెందిన చెన్న బాలమ్మ ,మేడుపు ఎరుకలి రాములమ్మ చింతకుంట్ల మల్లమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి ఆదేశానుసారం బాయిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి,రఘు, కుమార్, మండల మైనారిటీ నాయకులు బిక్కుసాహెబ్ ,కురుమూర్తి రాజారెడ్డి, బోయ మల్లయ్య పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికలు అధికారులు పకడ్బందీగా విధులు నిర్వహించాలి:కలెక్టర్



కందనూలు :జిల్లాస్థాయి ఎన్నికల నోడల్ అధికారులు పూర్తి అవగాహనతో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ, మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్, అంచనాలు, మానిటరింగ్ కమిటీ, స్వీప్, పోస్టల్ బ్యాలెట్, మ్యాన్ పవర్, ట్రైనింగ్ నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ..... జిల్లా స్థాయి నోడల్ అధికారులు చేస్తున్న పనులు, నిర్వహిస్తున్న వివరాలపై సమీక్షించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా నోడల్ అధికారులు పకడ్బందీగా విధులు నిర్వహించాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థి రూ. 40లక్షలకు మించి ఖర్చు చేయరాదని ఎన్నికల సంఘం పరిమితి విధించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, సీతారామారావు, నోడల్ అధికారులు నర్సింగ్ రావు, ఉష, పత్యా నాయక్, శ్రీనివాసులు, శ్రీనివాస్ బాబు, రమాదేవి, ఫయాజుద్దీన్, రిటర్నింగ్ అధికారులు వెంకట్ రెడ్డి, గోపిరామ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ్ రెడ్డి, జాకీర్ అలీ, కార్తీక్, చంద్రశేఖర్, ఎం సి ఎం సి కమిటీ సభ్యులు శ్రీధర్, దినకర్, తిరుపతయ్య, గురుబ్రహ్మం, శ్రీకర్, తదితరులు పాల్గొన్నారు.

సి విజిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ఎన్నికలు పారదర్శకంగా జరగడానికి ప్రజల చేతిలో సి విజిల్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ నేడొక ప్రకటన లో తెలిపారు. జిల్లాలో ఎక్కడ ఓటరుకు ప్రలోభాలు పెట్టినా, ఓటరును భయభ్రాంతులకు గురి చేసిన లేదా బలవంతంగా ప్రభావితం చేసిన సి విజిల్ యాప్ ద్వారా ఎవరైనా సరే సమాచారం ఇవ్వొచ్చు. ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. అందుకే ఎలక్షన్ కమిషన్ ప్రజల చేతిలో సి విజిల్ అనే బ్రహ్మాస్త్రం పెట్టిందన్నారు. ఆండ్రాయిడ్ మొబైల్ ఉన్న ఎవరైనా సరే సివిజిల్ యాప్ ను ప్లే స్టోర్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చు అన్నారు.

నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలి

నవతెలంగాణ - కందనూలు

నవంబర్ 3న ఎన్నికల నోటిఫికేషన్ తేది నుండి నామినేషన్ల స్వీకరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసు కోవాలని కేంద్ర ఎన్నికల కమి షన్ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమి షనర్ నితీష్ వ్యాస్ జిల్లా ఎన్నికల అధికా రులను ఆదే శించారు. సోమ వారం ఉదయం న్యూఢిల్లీ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎలక్టోరల్ అధికారి, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల నిర్వహణ పై దిశానిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నవం బర్ 3న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడం. జరుగుతుందన్నారు.

అదే రోజు నుండి అభ్యర్థుల నుండి నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. కాబట్టి అందుకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. 100 మీటర్ల హద్దులు ఏర్పాటు చేసుకోవడం, అవసరమైన పోలీస్ బందోబస్తు తదితర ఏర్పాట్లు పకడ్బందీగా చేసుకో వాలన్నారు. సరైన సమయాన్ని సూచించే ఒక గోడ గడియారం పెట్టుకోవాలని తెలిపారు. అభ్యర్థుల పై ఉన్న క్రిమినల్ కేసుల వివరాలు ఏమైనా ఉంటే వాటిని కే.వై.సి. యాప్ లో అప్లోడ్ చేయా లని తద్వారా ప్రజలందరూ తెలుసుకునే విధంగా యాప్‌ను రూపొందించటం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే సీతారామారావు, నాగర్ కర్నూల్ అచ్చంపేట రిటర్నింగ్ అధికారులు వెంకట్ రెడ్డి, గోపి రామ్, జిల్లా నోడల్ అధికారులు నర్సింగ్ రావు, పత్యా నాయక్, ఉష, ఫయాజుద్దీన్, రమా దేవి,శ్రీనివాస్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో 04 ఫిర్యాదులు

నవ తెలంగాణ- కందనూలు

సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 04 ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ %క్పీూ% గారు స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.

మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ..

వెల్దండ : వెల్దండ మండల పరిధిలోని పోతేపల్లి గ్రామానికి చెందిన తాండ్ర వెంకటయ్య కుటుంబాన్ని వెల్దండ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తగుళ్ల కొండల్ యాదవ్ సోమవారం పరామర్శించి ఓదార్చారు. మృతి చెందారు. తాండ్ర వెంకటయ్య ఇటీ వల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యులకు రూ .3 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భీమయ్య, మాజీ సర్పంచ్ సత్యనారి, బుచ్చయ్యగౌడ్, పాలకూర కృష్ణయ్య, రమేష్, కిట్టు యాదవ్, కొమ్ము మధు, కొమ్ము బాలయ్య, అంజి యాదవ్, వరుణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

స్వార్థ రాజకీయాలు నాకొద్దు : ఎమ్మెల్యే

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

స్వార్థ రాజకీయాలు నాకొద్దని ప్రజాక్షేమమే నా యజెండాని అందుకే రాజకీయాలకు వచ్చానని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. పెద్దకొత్తపల్లి మండలంలోని ప్రతి గ్రామంలోని ఇంటి ప్రతి ఇంటికి చేశారు. తాను గెలిచిన తర్వాత ప్రతి గ్రామానికి సిసి రోడ్లు సైడు కాలువలు, జూనియర్ కాలేజీ, తహసీల్దార్ కార్యాలయం వంటి పలు అభివృద్ధి పనులను చేశానని అన్నారు. అంతేకాక సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను పెద్దకొత్తపల్లి మండలంలోని ప్రతి గ్రామంలోని ఇంటి ప్రతి ఇంటికి వచ్చేలా చూశాన్ని నేను చేసిన సేవ నన్ను గెలిపిస్తుం దన్నారు. సోమవారం రాత్రి మండలం పరదిలోని కల్వకోల్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన 60 మంది ప్రజాప్రతి నిధులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంగనేని అభిలాష్ రావు ఎంపీటీసీ వెంకటస్వామి, కొత్తపేట సింగిల్ విండో వైస్ చైర్మన్ రాము యాదవ్, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులూపాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మారే ప్రసక్తే లేదు : నిఖిల్ రెడ్డి



ఊరుకొండ :ఎన్ని సమస్యలు చుట్టు ముట్టినా.. ఎన్ని కష్టాలు ఎదురైనా.. కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని విడిచి పెట్టే ప్రసక్తి లేదని మాదారం సర్పంచ్ ధ్యాప నిఖిల్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఊరుకొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యా యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కోసం ప్రాణాలు పణంగా పెడతాం కానీ పార్టీ మాత్రం విడబో మని అన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించే విధంగా పార్టీకి పట్టుకొమ్మలైన కార్యకర్తలతో కలిసి పనిచేస్తానని అన్నారు.. ఎ. కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

చెక్ పోస్టులలో ముమ్మర తనిఖీలు

నవ తెలంగాణ. కందనూలు

తెలంగాణలో 2023 అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నాగర్ కర్నూల్ జిల్లాలో ఎలెక్షన్ కమిషన్ సూచనల మేరకు ఏర్పాటు చేసిన 06 చెక్ పోస్టులు , (01) ఇంటర్ స్టేట్ చెక్పోస్ట్ మరియు (05) ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టుల వద్ద వచ్చే ప్రతి వాహనాలను 24x7 ముమ్మర తనిఖీ చేయడం జరుగుతుంది, దీనిలో బాగంగా నాగర్ కర్నూల్ జిల్లాలో చెక్ పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీలో నిన్న ఉదయం 6 గంటల నుండి ఈరోజు ఉదయం 6 గంటల వరకు అనగా 24 గంటలలో , 03 క్యాష్ సీజ్ కేసులు చేసి 2,73,500/- క్యాష్ నీ సీజ్ చేశారు.16 లిక్కర్ కేసులు చేసి 138.09 లిటర్స్ మద్యంని సీజ్ చేశామని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఐపీఎస్ తెలిపారు.

పిచ్చి కూతలు మానుకోండి : ఎంపీపీ

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండలం లో ఆదివారం జరిగిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కట్ట గోపాల్ రెడ్డి మరియు కొంత మంది నాయకులతో ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ మెప్పుకోసం మీడియా సమావేశం ఏర్పాటుచేసి మండల కాంగ్రెస్ నాయకులను ముగ్గురని టార్గెట్ చేసిన లేనిపోని ఆరోపణలు చెయ్యడం కరెక్ట్ కాదని మండల కాంగ్రెస్ నాయకులు ఖండించారు. ఈ సందర్భంగా సోమవారం ఎంపీపీ అరుణ నరసింహారెడ్డి, మాటాడుతూ... ఎమ్మెల్యే భయానికి మండలాలకు మండలాలు గ్రామాలకు గ్రామాలు బి ఆర్ ఎస్ పార్టీకి నాయకులు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్న తరుణంలో ఒక భయాం దోళనకు గురై ఎమ్మెల్యే బయ్యానికి వారి మెప్పుకోసం ఏదో ఒకటి రాజకీయం గా ఎదురుకునే దమ్ము ధైర్యం లేక వ్యక్తి గతంగా ఆరోపిస్తున్నారు.అసలు బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలు ఎంటివి, మీరు అమలు చేసిన అభివృద్ధి ఏంటి అని నీలా దియడం జరిగిందన్నారు. గోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉండి తాలూకా స్థాయిలో పదవులను అనుభవయించి నీ వ్యక్తి గత అవసరాలకు పార్టీ మరి మళ్లీ నిన్ను రాజకీయంగా ప్రజలకు తెలియపరిచిన కాంగ్రెస్ పార్టీ విమర్శలు చెయ్యడం ఎంతవరకు కరెక్ట్ అదేవిందంగా రవీందర్ రావు కూడా మా వెంబడి ఉండి మేము పెట్టిన భిక్ష తో అనుభవి ంచుకుంటూ ఎమ్మెల్యే అండతో మాపైననే రౌడీహిజం చెయ్యడం ఎంతవరకు సమం జసం ఇవన్నీ ప్రజలు గమనించి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కట్ట, అనంత రెడ్డి,జెడ్పిటిసి ప్రతాప్ రెడ్డి, నర్సింహా రావు, బీసీ సెల్ అధ్యక్షులు తిరుపతయ్య గౌడ్, యువనాయకులు మొగిలి మహేష్, ఇంచార్జి శేఖర్ గౌడ్,పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపుతో నే బడుగులకు సంక్షేమ పథకాలు..

వెల్దండ : కాంగ్రెస్ పార్టీ గెలుపుతో నే బడుగులకు సంక్షేమ పథకాలు అందుతాయని మండల కాంగ్రెస్ నాయకులు గోడుగు చంద్రయ్య అన్నారు. సోమవారం వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కల్వకుర్తి లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి గెలిపించుకొని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి కి గిఫ్టుగా అందిస్తామన్నారు. రాష్ట్రంలో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ఏఐసిసి కార్యదర్శి, సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు వంశి చందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బాలాజీ సింగ్, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి లు గడపగడపకు కాంగ్రెస్ పార్టీ సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రచారానికి వెళ్తుంటే ప్రజలే బ్రహ్మరథం పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కాటిక రామకృష్ణ, చెర్కొ బాలస్వామి, మహేష్, రాజు పాల్గొన్నారు.

రైతు సమస్యలను పట్టించుకోని ప్రభుత్వాలు

– జిల్లా కార్యదర్శి పరమేశ్వరాచారి



వనపర్తి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సమస్యలు పట్టించుకోవడంలేదని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. రైతులకు సీడ్స్, ఫర్టిలైజర్, ట్రాక్టర్ కిరాయిలు, లేబర్ కిరాయిలు అన్ని ఇంటికి రేట్లు పెరిగినందున ఒక క్వింటాలు వరికి మద్దతు ధర రూ. 3,500 చెల్లిస్తే గిట్టుబాటు అవుతుందన్నారు. ఇక స్వామినాథన్ కమిటీ సిఫారసు కు వస్తే గతంలో స్వామినాథం కమిటీ సిఫారసు చెప్పిన ప్రకారంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరలు రాష్ట్ర ప్రభుత్వం 50శాతం అదనంగా ఇవ్వాల్సి ఉండగా దాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా పబ్బం గడుపుతూ మాది రైతు ప్రభుత్వం అని ఎలక్షన్ల ముందు మాత్రం హామీలు ఇస్తూ రైతులను మోసం చేస్తున్నదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం 2018 సంవత్సరంలో ఎలక్షన్ల ముందు రైతులకు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి నేటి వరకు పూర్తిస్థాయిలో చేయలేదని అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే నాయకులకు మాత్రమే రైతులు ఆలోచించి ఓటు వేయాలని కోరారు.

నేడు కొల్లాపూర్‌లో పాలమూరు ప్రజా బేరి

వీపనగండ్ల : కొల్లాపూర్ పట్టణంలో మంగళవారం మధ్యాహ్నం 3గంటలకు పాలమూరు ప్రజా బేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు వల్లభ పురం నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్, పానగల్ సింగిల్ విండో మాజీ చైర్మన్ బాల్ రెడ్డి, నాయకులు రఘునాథ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, వైయస్ వెంకటయ్య, ఎస్ రవీందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు బహిరంగ సభకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు మండలంలోని ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కాంగ్రెస్ స్కీంలు వారంటీ లేనివి : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి

ఆత్మకూరు : కాంగ్రెస్ స్కీంలు వారంటీ లేనివి అని బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం అమరచింత పట్టణంలో మండల స్థాయి బీఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు సమావేశం జరిగినది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో ఉన్న కర్ణాటకలో రైతులు ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని రాష్ట్ర సమీపంలో ఉన్న ప్రజలు తెలంగాణలో కలుస్తామని అంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పథకాలు దేశానికే ఆదర్శం దిక్సూచి లాంటివని, ప్రజాసంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ ఎన్నికల మెనూ ఫెస్టో రూపొందించడం జరిగిందని అన్నారు, రాష్ట్ర సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి డాక్టర్ ఆంజనేయులు గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో



ఉమ్మడి రైతు సమన్వయ సంఘం సభ్యులు సుచరిత, పట్టణ మున్సిపల్ చైర్మన్ మంగమ్మ, మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజు ,పట్టణ అధ్యక్షులు నరసింగ గౌడ్, జెడ్పీటీసీ సరోజ వెంకటయ్య, వైస్ ఎంపీపీ బాల్రెడ్డి ,ఎంపీపీ, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కల్తీ కల్లును నివారించాలని వినతి

ఆత్మకూరు : కల్తీకల్లు ను నివారించాలని వామపక్షాల ఆధ్వర్యంలో సోమవారం ఆత్మకూరు పట్టణంలోని ఆబ్కారీశాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ బాలరాజుకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వామపక్షాల నాయకులు మాట్లాడుతూ గత వారం రోజులుగా కల్తీ కల్లు తీవ్రమై ప్ర జలు తాగడం వల్ల తీవ్ర అస్వస్థలకు గురై హాస్పిటల్ పాలు అవుతున్నారని, అలాగే కల్తీకలు సేవించడం వలన కాళ్లు చేతులు, నోరు వంకరపోవడం , పిచ్చిపిచ్చిగా వ్యవహరిస్తున్నారన్నారు.అన్ని గ్రామాలలో ఇలాంటివి కాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో వామప క్ష పార్టీ నాయకులు ఏస్ రాజు, మండల కార్యదర్శి సీ.రాజు, సీపీఐ మం డల కార్యదర్శి రాబర్ట్ , బీఎస్పీ నాయకులు ఏం ప్రకాష్, అంబేద్కర్ జిల్లా సంఘం నాయకులు సహదేవుడు, జీ నరసింహ శెట్టి ,చిన్న, గొల్ల కురుమయ్య ,రాజు తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకుంటాం : సీఐ

మండలంలో పిన్నించర్ల గ్రామంలో కల్తి కల్లు తాగి అస్వస్థకు గురైన వారికి జిల్లా కేంద్రంలోని వైద్యశాలలో చికిత్స నిర్వహిస్తున్నారని, అలాగే గ్రామంలోని కల్లు శాంపుల్స్ సేకరించి హైదరాబాదులోని లేబరేటరీ పంపియడం జరిగిందని, నివేదిక రాగానే చర్యలు తీసుకుంటామని ఆబ్కారి సీఐ బాలరాజు అన్నారు. గీత కార్మికులు కల్లు అమ్మకంలో పరిశుభ్రత పాటించాలని, స్వచ్ఛమైన కల్లు సేకరించి అమ్మాలని సూచించారు.

ప్రజలే కుటుంబ సభ్యులు : మంత్రి సతీమణి



పెబ్బేరు : వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి నియోజకవర్గంలోని ప్రజలందరూ కుటుంబ సభ్యులేనని మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి అన్నారు. పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాత్రి తిప్పాయిపల్లి గ్రామంలో సోమవారం ఉదయం పాత పల్లి గ్రామంలో మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే మంత్రి తన ధ్యేయంగా పెట్టుకుని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశాడని గుర్తు చేశారు. బీఆర్ఎస్ నుంచి వనపర్తి శాసనసభకు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పోటీ చేస్తున్నారని, ప్రజలు ఆయన ఆశీర్వదించి ఆదరించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణంతో పాటు వివిధ గ్రామాలలో సోమవారం బీఆర్ ఎస్ ఎన్నికల ప్రచారం జోరందుకున్నది. సోమవారం పట్టణంలోని రెండవ, నాలుగవ ,ఆరవ ,9వ వార్డులో ప్రచారం కొనసాగింది. ఎవరొచ్చినా అబివృద్ధి సారదికి సాటి కాలేరు

మదనాపురం : దేవరకద్ర నియోజకవర్గంలో కొత్త కొత్తగా ఎందరొచ్చినా మళ్లీ దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డినే ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించడం ఖాయమని జెడ్పీటీసి మహానంది కృష్ణయ్య యాదవ్ తెలిపారు. మదనాపురం మండలంలోని అజ్జకొలు గ్రామంలో బీఆర్ఎస్ తరపున సోమవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు.అనంతరం ప్రజా సంక్షేమానికి తోడ్పాటునిచ్చే మేనిఫెస్టో పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కావలి రాములు, మండల ఉపాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు శాంత మూర్తి,నాయకులు బోయిని శ్రీనివాసులు, చింతకాయల శ్రీను, కరగడ్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Vadla mahesh s/o v.kondanna,వారికి ఇచ్చు LO AN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 30-10-2023 నుండి 31-10-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential House plot bearing No.B-103, total extent 170 sq.yards,in sy.nos.253/2, 267,situated within the limits of Tadiparthy Village,Gopalpet Mandal,Wanaparthy Dist,.**bounded by:**
East: 25 ft Road
West: plot no.91
North:plot no.104
South:plot no.102

K. CHANDRA MOULI
ADVOCATE
MAhaboob nagar
cell no: 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Kasireddy bal Reddy s/o kasireddy pedda linga Reddy,వారికి ఇచ్చు LOAN వ్యవహా రంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరిం చెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 30-10-2023 నుండి 31-10-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Open place in Sy.No.98/1/1/1/2/1/1 extent of 444 44 Square yards situated at Konkanvanipally village of Amarachinta Mandal, Wanaparthy District **bounded by.**
East: Government plots
West: Golla Sayulu plots
North:14 feets width Road
South: Kasireddy Damodar Reddy

ADVOCATE
B.SATYANARAYANA
cell no : 9440776007

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు P Ramesh Nayak s/o p.venkatanna,వారికి ఇచ్చు LO AN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 30-10-2023 నుండి 31-10-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential House plot bearing No.129,total extent 165 sq.yards,in sy.nos.444/1-2 & 445,KBR N-1,situated within the limits of Kothakota Village & Mandal,Wanaparthy Dist, **bounded by:**
East: 25 ft Road
West: plot no. 130
North:plot no. 128
South:20 ft Road

K. CHANDRA MOULI
ADVOCATE
MAhaboob nagar
cell no: 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Veerapaga Shirisha W/o Veerapaga Kurumurthy,వారికి ఇచ్చు LO AN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 30-10-2023 నుండి 31-10-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential House bearing No.3-85,total extent 138.88 sq.yards,RCC roof plinth area 300 sq.fts.,situated within the limits of Nagulapally Village,Kodair Mandal,Nagarkurnool Dist, **bounded by:**
East: Road
West: House of J.Chinna Swamy
North: House of V.Srikanth
South: House of V.Kurumurthy

K. CHANDRA MOULI
ADVOCATE
MAhaboob nagar
cell no: 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Mohammad Samad Pasha S/o Late Abdul Gaffur, వారికి ఇచ్చు LO AN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 30-10-2023 నుండి 31-10-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

I plot no.163,with plot area 155.5 Sq.yards in sy.no.196/A,1,2,3,4 197/C,193/A,B,C,D situated at Nagavara village limits under Wanaparthy municipality & dist.,**bounded by;**
East:plot no 164
West:plot no 162
North:patta land.
South:20 feet wide road
II. Plot no.162,with plot area 155.5 Sq.yards,in sy.no.197/C,196/A,196/A,193/C,193/D,193/A,193/B Situated at Nagavara village limits under Wanaparthy municipality & dist.,**bounded by;**
East:plot no 163
West:plot no 161
North:other's land.
South:20 feet wide road

B.GOPALREDDI,
ADVOCATE,
VALLABHNAGAR
WANAPARTHY
9490007106

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Kurumamma w/o Hanumanthu,వారికి ఇచ్చు LOAN వ్యవహా రంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరిం చెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 30-10-2023 నుండి 31-10-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Nala land sy.No.263/B/2 extent of Ac. 0-21 guntas situated in the limits of Umithyala village, Kaloor timmandoddi Mandal, Jogulamba Gadwal District **bounded by.**
East: Land of Pothula Rajender
West: Land of Sathyanna
North: Land of Chinna Kareppa
South: Church

ADVOCATE
B.SATYANARAYANA
cell no : 9440776007

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు G.suvarna s/o G.Hanumanthu,వారికి ఇచ్చు LOAN వ్యవహా రంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరిం చెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 30-10-2023 నుండి 31-10-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Plot No.104/A in Sy.No.815 total extent of 111.1 Square Yardssituated at Gadwal Town, Jogulamba Gadwal District **bounded by.**
East: Plot No.104
West:open place
North:plot No.99/A
South: Road

ADVOCATE
B.SATYANARAYANA
cell no : 9440776007

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Monakule Mahesh s/o Monakule Sailu, వారికి ఇచ్చు LO AN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 30-10-2023 నుండి 31-10-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential H.No. 2-102,totally admeasuring 184.72 sq.yards, in sy.no. 359, non RCC roof plinth area 301 sq.fts,. situated within thelimits of Chelimilla Village shivar of Pebbair Mandal, Wanaparthy Dist, **bounded by:**
East: House of Baini Anjanamma
West: House of K.Krishnamma
North:12 ft road
South: open place of Baini Nagamma

K. CHANDRA MOULI
ADVOCATE
MAhaboob nagar
cell no: 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Dasari jamanna s/o Dasari Peddanna,వారికి ఇచ్చు LOAN వ్యవహా రంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరిం చెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 30-10-2023 నుండి 31-10-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Remaining Plot No.8 southern side in Sy.No.687/E1, 687/E2 & 688/A total extent of 91.08 square yards situated at leeja village and Mandal, Jogulamba Gadwal District **bounded by.**
East: Remaining plots of Vendor
West: Road
North: Plot No.8 Northern side gifted an extent of 47.22 Sq.yardsD.Krishna @Dasari Krishna
South: Road

ADVOCATE
B.SATYANARAYANA
cell no : 9440776007

ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపట్టాలి

- డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్‌వ్యాస్
- ఓటర్ నమోదు పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలి
- సి విజల్ యాప్‌ను విస్తృతం చేయాలి





జోగులాంబ గద్వాల : రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ను సజావుగా నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. సోమవారం న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణలో సమయపాలన పాటించాలని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్య ర్థికి తప్పనిసరిగా ఓటరు జాబితా వివరాలు అందిం చాలని, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించే సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అభ్యర్థుల సమక్షంలో ఈవీఎం యంత్రాల రెండవ ర్యాండ మైజేషన్ చేపట్టాలని , అభ్యర్థులు అధికంగా ఉంటే సప్లిమె ంటరీ ర్యాండమైజేషన్‌కు చర్యలు తీసుకోవాలని పేర్కొ న్నారు. పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని ఆదేశించారు. పోలింగ్ ప్రశాం తంగా జరిగేందుకు ఓటరు స్లిప్పులను పంపిణీ చేయాలని, ఈవీఎం యంత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూ షన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల్లో అవసరమైన వసతులు కల్పించాలన్నారు. ఈవీఎం యంత్రాలు తరలించే అధికారులకు అవసరమైన భద్రత కల్పించాలని సూచించారు.పోలింగ్ కేంద్రాలలో అన్నీ వసతులు కల్పించాలని, పోలింగ్ కేంద్రాల జాబితా అభ్యర్థులకు, రాజకీయ పార్టీలకు అందజేయాలని, పోలింగ్ సమ యంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు ప్రత్యేక వస తులు కల్పించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని, ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులకు, అత్యవసర సేవల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలన్నారు. ఎన్నికల నిబంధనలు తప్పకుండా అమలు చేయాలని, సి విజల్ యాప్ ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకువెళ్లాలని అన్నారు. మీడియా సెంటర్లు ఏర్పా టు చేయాలని, ఎన్నికల రికార్డులకు సంబంధించి ప్రతి అంశం భద్రపరచాలని అన్నారు. రాజకీయ పార్టీలకు ,అభ్యర్థులకు అవసరమయ్యే వివిధ రకాల అనుమతులను ఫస్ట్ కం ఫస్ట్ సర్వ్ ప్రాతిపదికన నిష్పక్షపాతంగా అందించాలన్నారు. ఎన్నికల తనిఖీల్లో భాగంగా నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీ ప్రతి రోజు వచ్చే అప్పీల్ పై చర్చించి నిర్ణయం తీసుకోవాలని, రూ. 10 లక్షల కంటే అధికంగా నగదు జప్తు చేసిన సమయంలో ఐటి అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. నవంబర్ 3 నుంచి ఎన్నికల పరిశీలకుల క్షేత్రస్థాయి పర్యటన ఉంటుందని సన్నద్ధం కావాలని పేర్కొన్నారు.సమావేశంలో హైదరాబాద్ నుంచి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొనగా, సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా ఎస్పీ రితి రాజ్, రిటర్నింగ్ అధికారులు అపూర్వ చౌహన్, చీర్ల శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ రవి, ఆర్‌డీఓ చంద్రకళ అధికారులు పాల్గొన్నారు.

నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు చేసుకోవాలి

వనపర్తి : నవంబర్ 3న ఎన్నికల నోటిఫికేషన్ తేది నుంచి నామినేషన్ల స్వీకరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని కేంద్ర ఎన్నికల కమిషన్ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం న్యూఢిల్లీ నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎలక్టోరల్ అధికారి, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల నిర్వహణ పై దిశానిర్దేశం చేశారు. 100 మీటర్ల హద్దులు ఏర్పాటు చేసుకోవడం, అవసరమైన పోలీస్ బందోబస్తు తదితర ఏర్పాట్లు పకడ్బందీగా చేసుకోవాలన్నారు. ఆన్లైన్ సువిధా యాప్ ద్వారా నామినేషన్ వేసే అభ్యర్థులకు తగిన సాంకేతిక పరిజ్ఞానం, సహకారం అందించే విధంగా చూసుకోవాలన్నారు. సరైన సమయాన్ని సూచించే ఒక గోడ గడియారం పెట్టుకోవాలని తెలిపారు. అభ్యర్థుల పై ఉన్న క్రిమినల్ కేసుల వివరాలు ఏమైనా ఉంటే వాటిని కే.వై.సి. యాప్ లో అప్లోడ్ చేయాలని తద్వారా ప్రజలందరూ తెలుసుకునే విధంగా యాప్ ను రూపొందించటం జరిగిందన్నారు. అభ్యర్థులకు ఎన్నికల ప్రచార వ్యయం, నిర్వహణకు సంబంధించిన ప్రత్యేక బ్యాంక్ అకౌంట్ తెరిపించాలని సూచించారు. నామినేషన్ల ఉపసంహరణ తర్వాత పోస్టల్ బ్యాలెట్ లు, బ్రెయిలీ లిపి బ్యాలెట్ లు అవసరమైన మేరకు ముద్రించి ఎనికల విధులు నిర్వహించే వారికి పోస్టల్ బ్యాలెట్ లు ఫెసిలిటేశన్ సెంటర్లో ఓటు తీసుకొని వేసేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. హెూమ్ ఓటింగ్ కు సంబంధించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. సీజర్ కమిటీకి సంబంధించి ప్రజల నుంచి ఎక్కువ ఫిర్యాదులు రాకుండా పారదర్శకతతో పట్టుకున్న నిధులు ఆభరణాలు సీజ్ చేయాలని తెలిపారు. ఎన్నికల్లో ప్రలోభాలు పెట్టేందుకు తరలించే నిధులు ఎక్కడ దొరికిన సీజ్ పకడ్బందిగా సీజ్ చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు వస్తె 24 గంటల్లో పరిష్కరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎక్కడ ఎలాంటి సమస్య ఉత్పన్నమైన నిమిషాల వ్యవధిలో చేరుకొని పరిష్కరించే విధంగా సమీకృత కంట్రోల్ రూం ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఎన్నికలు సజావుగా పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి, వనపర్తి రిటర్నింగ్ అధికారి ఎస్. తిరుపతి రావు, అందరూ నోడల్ అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధే నా ఎజెండా..

- అభివృద్ధిలో భాగస్వాములు కావాలి
- 30 మంది బీజేపీ,కాంగ్రెస్ నాయకులు చేరిక
- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



పెద్దమందడి : రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న జిల్లాల సరసన వనపర్తి జిల్లాను ముందు వరుసలో నిలుపాలన్నది ఎజెండాగా పెట్టుకుని పనులు చేస్తున్నానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో కృష్ణారెడ్డి భాస్కర్ రెడ్డిల ఆధ్వర్యంలో 30 మంది కాంగ్రెస్ , బీజేపీ నాయకులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ముందుగా వారికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా ఏర్పాటు చేసి ఇప్పటికే ఎన్నో అభివృద్ధి పనులను చేయడం జరిగిందన్నారు. ప్రజలు ఆశీర్వదిస్తే భవిష్యత్‌లో మరిన్ని అభివృద్ధి పనులు చేసేందుకు మీరందరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో మండలనాయకులు పాల్గొన్నారు.

బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ



నారాయణపేటటౌన్/ఊట్కూర్ : నారాయణపేట జిల్లాలో నవంబర్ 06వ తేదీన నారాయణపేట, మక్తల్ అసెంబ్లీ నియోజక వర్గాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు పర్యటన సందర్భంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ సభాస్థలి, గ్యాలరీలు, ఎలిప్యాడ్ ఏర్పాటు చేసే స్థలాలను, పార్కింగ్ ఏర్పాటు, ట్రాఫిక్ డైవర్షన్ తదితర ఏర్పాట్లను సోమవారం పరిశీలించారు. అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు భారీకేట్స్, తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ఎస్పీతో పాటు డీఎస్పీలు కే.సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, సీఐలు రవి బాబు, రామ్ లాల్, ఎస్సై లు విజయ్ కుమార్, పర్వతాలు తది తరులు ఉన్నారు.

నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాట్లు చేపట్టాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష

నారాయణపేట టౌన్ : నవంబర్ 3 నుంచి 10 వరకు జరిగే అసెంబ్లీ నామినేషన్ల ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. సోమవారం ఆర్డీఓ కార్యాలయాన్ని ఎస్పీ యోగేష్ గౌతమ్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నారాయణపేట నియోజకవర్గ పరిధిలో ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్లను నవంబర్ 3వ తేదీ నుంచి నామినేషన్ అందజేయనున్నట్లు తెలిపారు. అందుకు సంబంధించిన భారికెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. 200 మీటర్ల దూరంలో ఎవరిని రానీయకుండా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు జరిగే నామినేషన్ ప్రక్రియలో ఎన్నికల సిబ్బంది అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి సిద్ధంగా ఉండాలన్నారు. నారాయణపేట నియోజకవర్గం పరిధిలో నారాయణపేట ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ల ప్రక్రియకు సిద్ధం చేయాలన్నారు.ఎన్నికల సిబ్బంది ఐడీ కార్డు వినియో గించాలన్నారు. నామినేషన్ పరిధిలో సీసీ కెమెరాలు, వీడియో కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాయాంక్ మిత్తల్, అశోక్ కుమార్ ఆర్డీవో రామచంద్ర, తహసీల్దారులు రానా ప్రతాప్, డీ. ఎస్. పీ, సీఐ, ఎస్ఐ, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మానసిక సమస్యలను గుర్తించాలి

- డీఎంహెచ్వో జయచంద్ర మోహన్





వనపర్తి : ప్రసవం తర్వాత మహిళల్లో మానసిక ఆందోళన ఇతర సమస్యలను గుర్తించి వారికి సరైన అవగాహనతో పాటు వైద్యం అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జయచంద్ర మోహన్ సూచించారు. సోమవారం వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమావేశ మందిరంలో జిల్లాలోని వైద్యాధికారులు, సూపర్వైజర్లకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్ ప్రసవానంతర కాలంలో వచ్చే మానసిక సమస్యలపై ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భసమయంలో, ప్రసవానంతరం ఒక వారంలోపు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని ఇవి కొందరిలో తీవ్ర రూపం దాల్చవచ్చునని తెలిపారు. చాలామందిలో అసలు ఇవి మానసిక సమస్యలు అన్న విషయమే గుర్తించలేకపోవడం జరగవచ్చని తెలిపారు. ప్రసవానంతర కాలంలో డిప్రెషన్ ,ఆందోళన బరువుతో బిడ్డలు పుట్టడం నెలలు నిండకుండా పుట్టడం, ప్రసూతి ,ఆరోగ్య సంరక్షణ సేవలు సరిగ్గా వినియోగించుకోకపోవడం, శిశువు అభివృద్ధి సరైన విధంగా లేకపోవడం, విష్యు అభివృద్ధి సరైన విధంగా జరగకపోవడం, వరుసగా ఒకే రకమైన బిడ్డలు పుట్టడం ఆడ లేదా మగ, వైవాహిక వైరుధ్యాలు కలిగి ఉండడం, గృహహింస వంటివి మానసిక ఆరోగ్య సమస్యలకు ప్రధాన కారణాలుగా తెలపడం జరిగింది.ఈ సమస్యలను ప్రాథమిక దశలోనే వైద్యాధికారులు ,సూపర్వైజర్లు గుర్తించి సైకియాట్రిస్తారా వారికి చికిత్సను అందించే విధంగా డీఎంహెచ్వో కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంజుల అధికారి పీహెచ్ గోపాల్పేట గారు, డిడిఎం వెంకటకృష్ణారెడ్డి, డాక్టర్ అంబుజా సైకియాట్రిస్ట్, జిల్లాలోని వైద్యాధికారులు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

ఎన్నికలకు అన్నీ ఏర్పాట్లు చేపట్టాలి : కలెక్టర్



జోగులాంబ గద్వాల : శాసనసభ ఎన్నికల సందర్భంగా కౌంటింగ్ కేంద్రాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. సోమవారం గద్వాల్ , ఆలంపూర్ నియోజకవర్గాలకు సంబంధించి గోనుపాడు నందు గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కౌంటింగ్ సెంటర్ మరియు స్ట్రాంగ్ రూమ్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీ ఎంలను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ వంటి వాటికి అనువైన వసతులను ఏర్పాటు చేయాలనీ , కౌంటింగ్ కోసం ఏర్పాటు చేసే గదులను పరిశీలించి, పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతా పరమైన అంశాలను పరిశీలిస్తూ, అధికా రులకు పలు సూచనలు చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. కౌంటింగ్, స్ట్రాంగ్ రూమ్ గదులను పరిశీలించి, ఆయా గదుల్లో అవసరమైన ఏర్పాట్లపై అధికారులకు సలహాలు, సూచనలు చేశారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి కళాశాలలో అవసరమైన చోట సీసీ కెమెరాలు, లైటింగ్, ఫాన్స్ ఏర్పాటు చేయాలనీ, బ్యారీకేడ్లు, పార్కింగ్ వసతులు కల్పించాలని ఆదేశించారు. ముందు జాగ్రత్త చర్యలుతీసుకోవాలని, అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు చేపట్టి పనులు పూర్తి చేయించాలన్నారు. కలెక్టర్ గారితో పాటు జిల్లా ఎస్ పి రితి రాజ్,ఐ పి ఎస్ , అదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ చీర్ల శ్రీనివా సులు, తహసిల్దార్ నరేందర్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రాము, ఆర్అండ్ బీ ప్రగతి, డీపీఆర్ఓ చెన్నమ్మ, కిరణ్ కుమార్ అధికారులు పాల్గొన్నారు.